క్లుప్తంగా

వధశాలను తరలించాలి

ఖానాపూర్: పట్టణంలోని సాయినగర్, శ్రీ రాంనగర్, అంబేద్కర్‌నగర్ కాలనీవాసుల కు ఇబ్బందిగా మారిన పశువుల వధశాలను జ నావాసాల నుంచి దూరంగా తరలించాలని కోరుతూ ఆయా కాలనీల ప్రజలు మంగళవా రం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అం దజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు రవి, గోపి, రాజేందర్, నాగరాజు, ప్రణయ్, వినోద్, రంజిత్, మురళి ఉన్నారు.

హరిహర క్షేత్రంలో పూజలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని మల్లన్నగుట్ట హరిహర క్షేత్రంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆరు గంటల నుంచే స్వామివారి ప్రతిమలకు పంచామృతాభి షేకాలు, వస్త్రాలంకరణ తదితర పూజాది కార్యక్రమలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ–మురళీధర్‌రెడ్డి దంపతులు, గురు స్వామి మూర్తి, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండ


సాయం అందిస్తున్న సభ్యులు

నిర్మల్‌టౌన్: ఇటీవల పట్టణంలోని చింతకుం టకు చెందిన నిర్మల్ మున్నూరు కాపు యువ జన సంఘం సభ్యుడు అడప రమేశ్ మృ తిచెందగా బాధిత కుటుంబానికి మంగళవా రం యువజన సంఘం తరఫున రూ.50 వే లను ఆర్థికసాయంగా అందించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆ సం ఘం అధ్యక్షుడు గంట రాకేశ్, కోశాధికారి ఆరే చిరంజీవి, జాయింట్ సెక్రెటరీ పూదరి శివ, అడప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేకుల షెడ్డు నేలమట్టం


కూలిన రేకుల షెడ్డు

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు శివారులో నిర్మిస్తున్న రేకులషెడ్డు నేలమట్టమైంది. సుమారు రూ.12 లక్షలు నష్టం వాటిల్లిందని యజమాని పేర్కొన్నాడు.

స్తంభాలు సరిచేశారు

సాక్షి ఎఫెక్ట్..


పనులు చేస్తున్న సిబ్బంది

నర్సాపూర్ (జి): మండల కేంద్రం శి వారులో, నందన్ ఎక్స్‌రోడ్డు ఎదుట వ్యవసా య భూ ముల్లో స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. దీనిపై సాక్షిలో ఈనెల 16న విద్యుత్ స్తంభా లు సరి చేయరూ శీర్షికన కథనం ప్రచురితమై ంది. స్పందించిన విద్యుత్ ఏఈ శంకర్ మంగళవారం సిబ్బంది చేత వంగిన స్తంభాలను సరి చేయి ంచారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక

ఖానాపూర్: మండలంలోని మ స్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన నలు గురు విద్యార్థు లు ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కా లర్ షిప్)–2025కు ఎంపికైన ట్లు హెచ్‌ఎం నరేందర్‌రావు తెలి పారు. ఈసంద ర్భంగా పాఠశాల నుంచి ఎంపికైన ఎని మిదో తరగతి విద్యార్థులు నిశిత, అభినయ్, నిషిత్, దీప్తిలను ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అం దించి అభినందించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

నీట్‌లో ప్రతిభ


నిశాంత్


అక్షయ

కడెం: మండలంలోని అ ల్లంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు నీట్ ప రీక్షలో ప్రతిభ కనబర్చారు. సంగ సుజాత–మల్లేశ్ దం పతుల కుమారుడు సంగ నిశాంత్(426) 1,61,465 జాతీయస్థాయి ర్యాంకు, సంగ కవిత–తిరుపతి దం పతుల కూతురు అక్షయ (478) జాతీయస్థాయిలో 79,403 ర్యాంకు సాధించా రు. వారి కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచ ర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షురాలు గుడిసె సంపూర్ణ కోరారు. మంగళవా రం ఖానాపూర్ ప్రాజెక్ట్ పరిధి అంగన్‌వాడీ టీ చర్లతో కలిసి ఉట్నూర్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు లీలారాణి, విజయ నిర్మల, శ్రీలత, రాణింద్ర, వరలక్ష్మి, రాజే శ్వరి, చంద్రకళ, జ్యోతి ఉన్నారు.

గుడిలో గుప్తనిధుల వేట

- నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం గర్భగుడిలో విగ్రహాలు ధ్వంసం
- పోలీసులకు నాయకుల ఫిర్యాదు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు


కొండపై స్వామివారు

కడెం: మండలంలోని కల్లెడ, దోస్త్‌నగర్ సమీపం లోని కొండపై వెలసిన వందల ఏళ్లనాటి శ్రీనల్లగొం డ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం దుండగులు తవ్వకాలు జరుపుతున్నారు. ఈ ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. దస్తు రాబాద్‌కు చెందిన అర్చకుడు నరేశాచార్యులు, మురిమడుగు భక్తులు, అర్చకులతో కలిసి ఈ నెల 16న ఆలయానికి వెళ్లగా గర్భగుడిలో విగ్రహాలు లేకపోవడంతో కంగుతిన్నారు. ఆలయ పరిసరాల్లో పడేసిన విగ్రహాలను గమనించిన అర్చకులు సం ప్రోక్షణ, శాంతిపాఠం, నరసింహ పారాయణం నిర్వహించారు. విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు.

తవ్వకాల ఆనవాళ్లు

ఆలయ పరిసరాల్లో విరిగిన ద్వారమూర్తి విగ్రహం, అరబిక్ భాషతో కూడిన ఇత్తడి కడ్డీలు, తట్ట, పార, నిమ్మకాయలు లభ్యమయ్యాయి. ఈ తవ్వకాలు ఒకటి రెండు రోజుల వ్యవధిలో జరిగి ఉండవచ్చని అర్చకులు అంచనా వేశారు. పురాతన ఆలయాన్ని పరిరక్షించాలని, ఈ అకృత్యానికి పాల్పడిన దుండ గులను కఠినంగా శిక్షించాలని కడెం, దస్తురాబాద్‌కు చెందిన అర్చకులు, భజరంగ్‌దళ్ నాయకులు మంగ ళవారం కడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేపథ్యం..

కల్లెడ, దోస్త్‌నగర్ సమీపంలోని ఈ ఆలయానికి వం దల ఏళ్ల చరిత్ర ఉంది. కొండపై వెలసిన నారసిం హుడు కోరిన కోరికలు తీర్చే దేవుడిగా భక్తుల పూ జలందుకుంటున్నాడు. భక్తులు తప్పులు చేస్తే గుట్ట దిగే సమయంలో కీడు జరుగుతుందని స్థానికుల నమ్మకం. మొదట కల్లెడ గ్రామ సమీపంలో తాటిచె ట్ల వద్ద ఉన్న ఈ ఆలయం.. కాలక్రమంలో అటవీ ప్రాంతంలోని కొండపై కొలువైందని చెబుతారు.

భక్తుల ఆచారం..

ఏటా వర్షాకాలం ప్రారంభంలో దస్తురాబాద్, కడెం , జన్నారం తదితర మండలాల నుంచి భక్తులు ఈ ఆలయానికి వస్తుంటారు. దట్టమైన అటవీ ప్రాం తంలో ఉండటం వల్ల ఒంటరిగా ఎవరూ వెళ్లరు. సమూహంగా వెళ్లి దర్శనం చేసుకుంటారు.

ఆలయాన్ని రక్షించాలి



గుట్టపై వెలసిన నల్లగొండ లక్ష్మీనారసింహ ఆలయం చారిత్రకమైనది. మేము ఆల యానికి వెళ్లేసరికి తవ్వకాలు జరిపి విగ్రహాలు బయట కనిపించాయి. అపవిత్రం జరిగినందునే ఆ లక్ష్మీనారసింహుడు తమను ఆలయానికి రప్పి ంచాడనుకున్నాం. నాతో వచ్చిన అర్చకులతో విగ్రహాలకు పూజలు నిర్వ హించి గర్భగుడిలో పునఃప్రతిష్ఠించాం.

– నరేశాచార్యులు, అర్చకుడు

చారిత్రక ఆలయం

నల్లగొండ లక్ష్మీనారసింహ ఆలయం పురాతన మైనది. నాగపీఠం, నాగులతో కనిపిస్తున్న తల భాగం విరగొట్టిన దేవతామూర్తి మానసదేవి కావచ్చు. ఈ ఆలయంలో 15, 16వ శతాబ్దం నాటి శిల్పాలు ఉన్నాయి. ఇత్తడి కడ్డీలపై ఉన్న అరబిక్ సంజ్ఞలు దెయ్యాలు, భూతాలు రాకుం డా, అసుర శక్తులను పారదోలడానికి ఇళ్ల ముం దు ఏర్పాటు చేసుకునేవారు.

– కరిపె రాజ్‌కుమార్, రామోజు హరగోపాల్, చరిత్ర పరిశోధకులు

ప్రపంచానికే దిక్సూచిగా భారత్

- ఎమ్మెల్యే రామారావు పటేల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

లోకేశ్వరం: భారతదేశ విధానాలు ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండ పంలో మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 370 ఆర్టికల్ రద్దు, రామమందిరం నిర్మాణం హర్ష ణీయమని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ హ యాంలో దళితుడు, గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన సంగతి గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం త్వరలోనే నెరవేరబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బొడికే సాయన్న, ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, జిల్లా కార్యదర్శి రమేశ్, నాయకులు రమేశ్, రాజేశ్‌బాబు, రవీందర్‌రావు, చిన్నారావు, సంతోష్‌గౌడ్, సంజీవ్‌రెడ్డి, విలాస్, భాస్కర్, సాహేదర్, కరీంలు ఉన్నారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖానాపూర్: వర్షాకాలం నేపథ్యంలో గోదావరి పరివాహకంతోపాటు లోతట్టు ప్రాంత ప్ర జలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సుజాత అ న్నారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నందున జా లర్లు, పశువుల కాపర్లు, రైతు లు, ఇతరులు గోదావరి నది, చెరువులు, వాగుల పరిసరా ల్లోకి వెళ్లవద్దని సూచించారు. శిథిలావస్థకు చే రిన ఇళ్లు, భవనాలు వర్షాలకు కూలే ప్ర మాదం ఉందని.. వాటిల్లో ఉండవద్దని కో రా రు. ఏవైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కా రానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పాఠశాలకు పూర్వవిద్యార్థుల అండ


బోర్డు అందిస్తున్న పూర్వవిద్యార్థులు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998–99లో పదోత రగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం అ దే పాఠశాలకు రూ.34 వేల విలువైన ఎనిమిది గ్రీన్ బోర్డులను అందించి ఉదారత చాటుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రీన్ బోర్డులతో తరగతి గదిలో విద్యార్థులకు మెరు గైన అభ్యాసన వాతావరణం కలుగుతుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎస్సై సాయికిరణ్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మోతిలాల్ పటేల్, అశోక్, శంకర్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిరావాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గంగన్న, నాయకులు

లక్ష్మణచాంద: నిజామాబాద్‌లో ఈనెల 21, 22 తేదీల్లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)ఆధ్వర్యంలో నిర్వహించే ప్రథమ మహాసభలకు కార్మికులు తరలివచ్చి విజయవం తం చేయాలని యూనియన్ జిల్లా సహాయ కార్యద ర్శి గంగన్న పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మణచాం దలో మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. ప్రధాని మోదీ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తు న్నారని.. కార్మికులు తమ హక్కులను కాపాడుకు నేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. టీయూసీఐ నాయకులు సరస్వతి, సాయవ్వ, లక్ష్మి, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి


ఖానాపూర్ : సత్తనపల్లిలో అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో నాగలక్ష్మి, ఎంపీడీవో

ఖానాపూర్: మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఎంపీడీవో సునీత, సీడీపీవో నాగలక్ష్మి అన్నారు. అమ్మమాట–అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని సత్తనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఎంపీవో రత్నాకర్‌రావు, అంగన్‌వాడీ టీచర్ దేవిక పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని బెల్‌తరోడా రైతువేదిక లో మంగళవారం అంగన్‌వాడీ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాల న్నారు. వారంలో రెండుసార్లు చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో నసీరొద్దీన్, క్లస్టర్ పరిధిలోని అం గన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామం లో భక్త మార్కండేయస్వామి ఆలయంలో మంగళ వారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ధర్మోర, పంచగుడి, మొహళ, వట్టోలి, వాస్తాపూర్, అర్లి, గొడిసెరా, జోహర్‌పూర్, అబ్దుల్లాపూర్, కన్కపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మీనా, అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, విమల, వసంత, లలిత, లక్ష్మి, దేవిక తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్


చెక్కులు పంపిణీ చేస్తున్న శ్రీహరిరావు

నిర్మల్‌చైన్‌గేట్: పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్మల్ నియోజకవర్గంలోని 135 మ ంది లబ్ధిదారులకు రూ.45 లక్షల 64 వేల వి లువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశా రు. కార్య క్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్‌రెడ్డి, అబ్దుల్ హాది, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బడి రాజేశ్వర్, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్‌లో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని డీసీసీ అధ్యక్షు లు శ్రీహరిరావు అన్నారు. ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంబడి రాజేశ్వర్‌ను మంగళవారం శ్రీహరిరావు తన క్యాంపు కార్యాల యంలో సన్మానించారు. కార్యక్రమంలో నిర్మల్, సారంగపూర్ ఏఎంసీ చైర్మన్లు భీమ్‌రెడ్డి, అబ్దుల్ హదీ, ఈశ్వర్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే


రాచాపూర్‌లో ఇళ్ల మంజూరు పత్రాలతో లబ్ధిదారులు, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగ ళవారం మండలంలోని నర్సాపూర్ పంచాయతీ పరిధిలోని కాశీగూడ, బాబాపూర్, రాచాపూర్ గ్రామాల్లో పలువురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవ గా.. మహేశ్వర్‌రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పార్‌పెల్లి గ్రామంలోని ఎస్సీ కాల నీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. ఇందులో ఆర్డీవో రత్నక ల్యాణి, తహసీల్దార్ సరిత, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇం ద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, అడ్వాల రమేశ్, చిన్నయ్య, ఎంపీడీవో రాధ, ఎంపీ వో అమీర్‌ఖాన్, పోశెట్టి, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లేశ్, లక్ష్మణ్, రాజేశ్వర్, గంగారెడ్డి, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని కొట్ల(కె) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహేశ్వ ర్‌రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామం లోని లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పట్టాలు అందిం చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రక రణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్, జామాల్, వెంకట్‌రెడ్డి, నర్సారెడ్డి, శ్రీను, బాపు రావు, శ్రీనివాస్‌గౌడ్, ముత్యం, శ్యాంరెడ్డి, ధర్మన్న, రాజేశ్వర్, అశ్వత్థామ, ముత్యం, రమేశ్, సాయేంద ర్, తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యనారాయ ణగౌడ్, మండల అధ్యక్షుడు రంజిత్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వద్దు


కడెంలో పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్

ఖానాపూర్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని డీపీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని దిలావర్ పూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామాల్లోని డ్రైనే జీల్లో పూడికను తీయించి వాటర్ ట్యాంకుల్లో క్లోరినే షన్, శానిటేషన్ పనులు విధిగా చేపట్టాలని పేర్కొ న్నారు. ప్రజావాణి(గ్రీవెన్స్)లో వచ్చిన ఫిర్యాదు లపై విచారణ చేసినట్లు వివరించారు. డీఎల్‌పీవో అజీజ్, ఎంపీవో రత్నాకర్‌రావు ఉన్నారు.

కడెం: వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుం డా జాగ్రత్తలు పాటించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కడెంలో పారిశుద్ధ్య నిర్వహ ణను పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. డంపింగ్‌యార్డ్ నుంచి దుర్గంధం వస్తుందని ఓ గ్రామస్తుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీపీవో కడెం డంపింగ్‌యార్డ్‌ను పరిశీలిం చారు. ఇందులో ఎంపీవో కవిరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

నేడు క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

నిర్మల్‌రూరల్: క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశం కోసం బుధవారం మండలంలోని రత్నా పూర్ కాండ్లీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎం పిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంట ల కు పోటీలు ప్రారంభమవుతాయని.. నాలుగో తర గతి చదివే విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.

19న కడెంలో..

కడెం: క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం మండలస్థాయి ఎంపిక పోటీలను ఈనెల 19న గురువారం కడెం జెడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో షేక్ హుస్సేన్ ప్రకటన లో పేర్కొన్నారు. 800 మీటర్ల పరుగు పందెం, షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు తదితర తొమ్మిది విభాగాల్లో 27మార్కులకు శారీరక పరీక్షలు నిర్వహి స్తామన్నారు. వయసు ధ్రువీకరణ, బోన్ అబ్ నార్మ లిటీ, వైద్యపరీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. పోటీ ల్లో పాల్గొనే బాలబాలికలు 1 సెప్టెంబర్ 2016 నుం చి 31 ఆగష్టు 2017 మధ్య జన్మించి నాలుగో తర గతి చదువుతున్న వారు అర్హులని వివరించారు.

రేపు మండలస్థాయి పోటీలు

కుభీర్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పా ఠశా లలో ఈనెల 19న నాలుగో తరగతి విద్యార్థులకు మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజులదేవి వి జయ్‌కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. 31 ఆగష్టు 2017లోపు పుట్టిన మండ లంలోని విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

నిజామాబాద్‌లో జిల్లా అధికారుల పర్యటన

నిజామాబాద్‌సిటీ: కార్పొరేషన్ పరిధిలో మంగళ వారం నిర్మల్ జిల్లా బల్దియా అధికారులు పర్యటిం చారు. స్లాటర్ హౌస్, నాగారంలోని బాబన్ సా హె బ్ పహాడ్‌లోని పశు, మేకల వధశాలను అధికారు లు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిప్యూటీ ఈఈ హరిభువన్ , శాని టరీ ఇన్‌స్పె క్టర్ దేవిదాస్, ఖురేషీ సొసైటీ సభ్యుల బృందం నిర్మల్‌లో నిర్మించే స్లాటర్ హౌస్ కోసం మోడల్, ని ర్మాణం, మురుగునీరు, పశువుల వ్యర్థాల తొలగిం పు ప్రక్రియను పరిశీలించారు. మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ, ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

రెవెన్యూ సదస్సులు

తానూరు: మండలంలోని ఉమ్రి(కె), జౌల(కె) గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి 41 దరఖాస్తులు స్వీకరించినట్లు తహ సీల్దార్ లింగంమూర్తి తెలిపారు. భూ సమస్యలున్న రైతులు అధికారులకు వినతిపత్రం అందిస్తే సమ స్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(కె) గ్రామం లో రెవెన్యూ సదస్సు నిర్వహించగా 14 దరఖాస్తు లు స్వీకరించినట్లు తహసీల్దార్ సుజాత పేర్కొ న్నారు. ఆర్‌ఐ సత్యనారాయణ, నాయకులు బీర్ల నర్సయ్య, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

ఆక్రమణలు తొలగిస్తాం.. సామగ్రి తీసుకెళ్లండి


వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి

కుభీర్: మండలకేంద్రంలోని విఠలేశ్వరస్వామి మం దిరం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను బుధవారం తొల గిస్తామని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. ఆలయం, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో మురుగు కాల్వలపై కొందరు షెడ్లు వేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ దుకాణాల కారణంగా ఆ ల యం, ఆసుపత్రిలో మెదరివాడలోనూ వర్షాకాలం లో వరద వస్తుందని పలువురు కోర్టులో కేసు వే శారు. సదరు దుకాణాలను తొలగించాలని ఇటీవల హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో సోమవారం ఆ లయ కమిటీ సభ్యులు దుకాణాలు తొలగించా లని ప్రజాఫిర్యాదుల విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆర్డీవో కోమల్‌రెడ్డి కుభీర్‌కు వచ్చి తొ లగించే దుకాణాలకు నెంబర్లు గీశారు. దుకాణాల్లో ఉన్న సామగ్రి తీసుకెళ్లాలని దుకా ణదారులకు సూ చించారు. ఎంపీడీవో సాగర్‌రెడ్డి, ఎంపీవో మోహన్ సింగ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

క్షీరాభిషేకం

బాసర: రైతుభరోసా డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నందుకు మంగళవారం బాసర కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకు లు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు మమ్మాయి రమేశ్, పలువురు నాయకులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలి

లోకేశ్వరం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యత గా చేపట్టాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని హవర్గ, లోకేశ్వరం, మన్మద్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ముగ్గు పోశారు. సోలమాన్‌రాజ్, భుజంగ్‌రావు, సాయారెడ్డి, శంకర్‌గౌడ్, రాజేశ్వర్ ఉన్నారు.

కడెం: మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామంలో ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశ్‌యాదవ్ భూమిపూజ చేశారు. ఇం దిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సత్తెన్న, మల్లేశ్, పోషన్న, రాజేశ్, వెంకవ్వ తదితరులున్నారు.

ముధోల్: మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాలకు ఈవో అన్వర్‌అలీ భూమిపూజ చేశారు. తాటి రమేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మోదీ పాలనలోనే అభివృద్ధి

భైంసారూరల్: ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షురాలు సుష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బిజ్జూర్ గ్రామంలో శక్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం లో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సట్ల సాయినాథ్, సోనారి యోగేశ్, సత్యనారాయ ణరెడ్డి, భోజరాంపటేల్, రమేశ్ ఉన్నారు.

నోట్‌బుక్‌ల పంపిణీ

భైంసారూరల్: మండలంలోని చుచుంద్, వాలేగాం ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. మంగళవారం దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ చైర్మన్ పంచగుడి మహేశ్ తన మేనకోడలు శివాన్వి మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని చుచుంద్ గ్రామంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో 220 మంది, వాలేగాం ప్రాథమిక పాఠశాలలో 80 మం ది విద్యార్థులకు రూ. రూ.10వేల విలువైన నోట్ బుక్‌లు, పెన్నులు అందించారు. ఉపాధ్యాయులు గణపతి, పండరి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామంలో మంగ ళవారం వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి బీపీ, జ్వరం పరీక్షలు చేసిన ట్లు గడ్‌చాంద హెల్త్ సూపర్‌వైజర్ వంశీ పేర్కొన్నా రు. ఆరోగ్య కార్యకర్త రాణి, ఆశవర్కర్లు ఉన్నారు.

లక్ష్మణచాంద: వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లక్ష్మణచాంద పీహెచ్‌సీ వైద్యురాలు ప్రత్యూష పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని ధర్మారంలో డ్రై డే నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నిల్వనీటిని పారబోయిం చారు. ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్, కార్యద ర్శి మేఘనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు రాలేదని నిరసన

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు రాలే దని మంగళవారం రోడ్డుపై పలువురు నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం ఎం డ తీవ్రతకు ఓ వృద్ధురాలు స్పృహ తప్పి పడిపోగా మరోసారి సాయంత్రం నుంచి వర్షంలో రాత్రి వరకు ఆందోళన చేపట్టారు. అర్హులకు ఇళ్లు కేటాయిం చాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : కలెక్టర్

కడెం: ఇళ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. కడెం మండలం లింగాపూర్ గ్రామం లో కొందరు గ్రామస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా చేసిన విషయంపై స్పం దించారు. ఇళ్ల మంజూరు నిరంతరం కొనసాగుతుందని ప్రస్తుతం జా బితాలో లేనివారిలో అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.